క్లుప్తంగా

బీజేపీలో చేరిక



సంగెం : మండలంలోని లోహిత గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు బీజేపీలో చేరినట్లు మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి తెలిపారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, డాక్టర్ కాళీప్రసాదరావుల సమక్షంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుర్రసు సదయ్య, ఉపాధ్యక్షుడు దేవ వీరయ్య, కార్యదర్శి రవి, నాయకులు,తదితరులు బీజేపీకండువా కప్పుకున్నారు.

నియామకం



శంకర్ నాయక్

నెక్కొండ : కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా బానోత్ శంకర్ నాయక్‌ను నియమించామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గొట్లకొండ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు శంకర్‌నాయక్ నియామక పత్రం అందించామన్నారు. పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి మండల కమిటీలో స్థానం కల్పించామన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ ముఖ్య నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



నర్సంపేట రూరల్ : మండలంలోని గురిజాలలో చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు, పేదలకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేసినట్లు సంస్థ వ్యవస్థాపకుడు బత్తిని అశోక్‌గౌడ్, మధురవాణీ తెలిపారు. అనంతరం ఇ.సహోదర్, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్‌గౌడ్ మాట్లాడారు. గ్రామంలోని పేదవారిని, వృద్ధులను గుర్తించి దుప్పట్లు పంపిణీ చేసిన చీర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్, మధురవాణిలకు కృతజ్ఞతలు తెలిపారు.

స్కూల్ బ్యాగులు..

గీసుకొండ : మండలంలోని వంచగిరి కేజీబీవీలో చదువుతున్న విద్యార్థినులకు లర్నింగ్ కర్వ్ సంస్థ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ తదితర స్టేషనరీని మంగళవారం పంపిణీ చేశారు. విద్యార్థినులకు సామాజిక భావోద్వేగ నైపుణ్యాల(ఎస్ఈఎల్)పై శిక్షణ నిర్వహించారు. జీసీడీఓ ఫ్లోరెన్స్, తులసి, ఎస్ఓ హిమబిందు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం



సంగెం : మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గవిచర్ల పశు వైద్యాధికారి వంశీ మాట్లాడుతూ.. రైతులు వైద్యుల సూచనలు, సలహాలతో పాడి పశువులను కాపాడుకోవాలని అన్నారు. అనంతరం 119 పశువులకు సాధారణంగా వచ్చే పునరుత్పత్తి సంబంధిత సమస్యలు, సకాలంలో ఎదకు రాకపోవడం, చూడి నిలువకపోవడం వంటి వాటికి చికిత్స అందించారు. ఉచితంగా నట్టల నివారణ మందు, మినరల్ మిక్షర్ మందులను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ముజ్జిగ అనిల్, గోపాల మిత్రలు కమలాకర్, వీరేశం, బాబు, వీరేశం, రాజు పాడి రైతులు పాల్గొన్నారు.

మొక్కలు నాటాలి



చెన్నారావుపేట : ప్రతీ ఒక్కరు తమ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత, వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అన్నారు. ఎస్సై తోట మహేందర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఉసిరి మొక్క నాటారు.

ప్లాస్టిక్ విస్తర్లు వద్దు



గీసుకొండ : మండలంలోని మరియపురంలో ప్లాస్టిక్‌తో తయారు చేసిన విస్తర్లు వద్దని, వాటికి బదులుగా సహజ సిద్ధంగా ఆకులతో తయారు చేసిన వాటిని వాడాలంటూ సర్పంచ్ అల్లం బాల్‌రెడ్డి మంగళవారం మహిళలకు అవగాహన కల్పించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సహజ సిద్ధంగా విస్తర్లను తయారు చేసే విధంగా మహిళలకు ఆయన గ్రామంలో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.జీపీ కార్యదర్శి స్వప్న పాల్గొన్నారు.

నర్సంపేట రూరల్: కుంకుమ పూజ చేస్తున్న మహిళలు



రాయపర్తి: కిష్టాపురంలో..



దుగ్గొండి: అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆకుల శ్రీనివాస్



గణపతికి ప్రత్యేక పూజలు

జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయకుడి విగ్రహాలకు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానాలు, మహిళలు కుంకుమ పూజ నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: గణనాథుడి వద్ద పూజ చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, భక్తులు



నెక్కొండ: గణేశ్ మండపం వద్ద దీపాలతో..



చెన్నారావుపేట: చంద్రుతండాలో ..



గీసుకొండ: జాన్‌పాకలో ఓం ఆకారంలో దీపాలు



గీసుకొండ: ఆరెపల్లిలో.. సీఐ రామకృష్ణ



ఖానాపురం: పూజ చేస్తున్న భక్తులు



ఖానాపురం: అన్నదానం ప్రారంభిస్తున్న ఎంపీపీ

విజయవంతం చేయాలి

నర్సంపేట : నర్సంపేటలో రేపు (గురువారం) జరిగే మెడికల్ కళాశాల శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ఆరోగ్య వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు హరీష్‌రావు, దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్‌తో పాటు ఎంపీ మాలోత్ కవిత, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బస్వరాజు సారయ్య హాజరు కానున్నట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యార్థి, యువత, మేధావులు, రైతులు, పార్టీలకతీతంగా నాయకులు, ఇతర ప్రజా ప్రతినిధులు, హాజరు కావాలని కోరారు.

అధిక సంఖ్యలో తరలిరావాలి

నెక్కొండ : నర్సంపేటలో రేపు (గురువారం) నర్సంపేట మెడికల్ కాలేజీ శంకుస్థాపనకు మండలం నుంచి 5 వేల మంది పార్టీ కార్యకర్తలను తరలించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, ఎంపీపీ జాటోత్ రమేశ్ నాయక్, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేశ్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అలాగే మండలంలోని చిన్నకొర్పోలు వాగుపై చెక్‌డ్యాంతో కూడిన బ్రిడ్జి నిర్మాణ పనులను మంత్రి ప్రారంభిస్తారన్నారు. మండల నలుమూలల నుంచి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.

ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి



వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ కిషన్, ఎస్సైలు

ఖానాపురం : వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని సీఐ పుల్యాల కిషన్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని నర్సంపేట-గూడూరు జాతీయ రహదారిపై మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్లు, ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలను అదుపులోకి తీసుకొని జరిమానాలు విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాల్లో ఎలాంటి ఆధారాలు లేకుండా డబ్బులు తరలిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సైలు మాధవ్, పరమేశ్వర్, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

సెల్‌ఫోన్ల అప్పగింత



వర్ధన్నపేట : నాలుగు నెలల క్రితం ఓ కుటుంబం మూడు సెల్‌ఫోన్లు పోగొట్టుకోగా మీ సేవ ద్వారా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం(సీఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీ)తో కనిపెట్టి వాటిని స్వాధీనం చేసుకుని మంగళవారం వారికి సెల్‌ఫోన్లను అప్పగించినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



సీమంతం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఖానాపురం : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు తయారు చేసిన పిండి వంటలను పరిశీలించి స్వీకరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ జ్యోతి, సర్పంచ్ శాఖమూరి చిరంజీవి, ఎంపీటీసీలు కవిత, భారతి, సూపర్‌వైజర్ రమ, వైస్ ఎంపీపీ ఉమారాణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ



నర్సంపేట : హనుమకొండలోని ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లో అక్టోబర్ 1వ తేదీన గౌడ జేఏసీ ఆధ్వర్యంలో జరిగే గౌడ గర్జన సభను విజయవంతం చేయాలని జిల్లా జేఏసీ కన్వీనర్ పులి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఈ మేరకు పట్టణంలో గౌడ గర్జన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో గీత పారిశ్రామిక సంఘం భవనంలో మంగళవారం సంఘం అధ్యక్షుడు గిరగాని సాంబయ్యగౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తాళ్లపెల్లి కుమార్, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కమల



కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్న ఉషాదయాకర్‌రావు

పర్వతగిరి : మహిళా సంఘాలకు ప్రభుత్వం అందించే రుణాలతో వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎంపీపీ లూనావత్ కమలపంతులు అన్నారు. ఈ మేరకు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మదర్‌థెరిసా మండల సమాఖ్య 16వ వార్షిక మహాసభ అధ్యక్షురాలు అబ్బరబోయిన నాగమణి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ఎంపీఓ శ్రీనివాస్, సర్పంచ్ మాలతి, రజిత, ఏపీఎంలు, సీసీలు, ఉన్నారు.

గీసుకొండలో..

గీసుకొండ : సెర్ప్ పొదుపు సంఘాల మహిళలు తీసుకున్న రుణాలతో ఆర్థికంగా ఎదగాలని జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు అన్నారు. మంగళవారం కొనాయమాకుల వద్ద గల ప్రగతి మండల సమాఖ్య వార్షిక మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమాఖ్య కోశాధికారి సరిత, ఏపీఎం సురేశ్‌కుమార్, సీసీలు కోల శోభ, గడ్డి అశోక్, సుజాత, సీఏలు, వీఓ సభ్యులు పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు లక్ష్యం అని ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు అన్నారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టుశిక్షణ నాలుగో బ్యాచ్‌ను మంగళవారం ఆమె ప్రారంభి, మాట్లాడుతూ మహిళలు కుట్టుశిక్షణ ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ గజవెల్లి అనంత, సీసీలు, వీఓఏలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



మాట్లాడుతున్న ప్రేమ్‌కుమార్

సంగెం : ప్రతీ ఒక్కరు బ్యాంకు అందించే సేవలపై అవగాహన ఉండి, ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. మండలంలోని గవిచర్లలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొదుపు ఖాతాలు కలిగి ఉండాలన్నారు. బ్యాంకు ద్వారా అందించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, అటల్ సురక్ష బీమా, అటల్ పెన్షన్ యోజన పథకాల్లో చేరి ప్రయోజనం పొందాలన్నారు. ఎస్‌బీఐ ఇన్సురెన్స్ పథకంలో ఏడాదికి రూ.1,000లు చెల్లిస్తే ప్రమాదంలో మరణిస్తే రూ.20లక్షల బీమా వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రమణ, కళాజాతా బృందం పాల్గొన్నారు.

చోరీకి మహిళల యత్నం

దుగ్గొండి : చాపలబండ గ్రామంలోని ఓ ఇంటిలో గుర్తు తెలియని మహిళలు చోరీకి యత్నించారు. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి ఇంటికి మంగళవారం తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు ఐదుగురు గుర్తు తెలియని మహిళలు వచ్చారు. గమనించిన ఇరుగుపొరుగువారు నిద్రలేచి మహిళలను వెంబడించారు. నలుగురు తప్పించుకోగా ఒక మహిళ పట్టుబడింది. పట్టుబడిన మహిళను పోలీసులకు అప్పగించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయంపై ఎస్సై పరమేష్‌ను వివరణ కోరగా మహిళలు కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు ఏరుకునే వారిగా అనుమానిస్తున్నామని, పట్టుబడిన మహిళను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని తెలిపారు.

'అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి'

సంగెం : పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావుపై మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి చేసిన అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని లేకుంటే మండలంలో తిరగనివ్వబోమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భిక్షపతి ధర్మారెడ్డి, నిమ్మగడ్డలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మరోసారి షాడో ఎమ్మెల్యే అంటూ మతిభ్రమించిన మాటలు మాట్లాడితే మండలంలో అడుగు పెట్టలేవని హెచ్చరించారు. కుల రాజకీయాలు చేస్తున్న కాళీప్రసాదరావుకు ప్రజలు ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు. జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా, విలేకరుల సమావేశానికి తమను ఎందుకు పిలవలేదని పలువురు సీనియర్ నాయకులు కీనుకువహించా రని బీఆర్‌ఎస్‌లో ఓ వర్గం వారినే ఆహ్వానించడంలో అంతర్యం ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె



నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు

గీసుకొండ : తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది. ఇందులో భాగంగా గీసుకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట టీచర్లు, హెల్పర్లు సమ్మె శిబిరాన్ని ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. టీచర్లకు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ.5 లక్షలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో వారు సమ్మె చేస్తున్నారు.

పరామర్శ



రాయపర్తి : మండలంలోని శివరామపురం గ్రామానికి చెందిన మడిపెల్లి వెంకటయ్య ఇటీవల మృతిచెందాడు. కాగా మంగళవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల ఎన్నికల ఇన్‌చార్జ్ గుడిపూడి గోపాల్‌రావు, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ చెడుపాక కుమారస్వామి, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

వర్ధన్నపేట : మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంగళవారం ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అందజేశారు. కార్యక్రమాల్లో నాయకులు కుమారస్వామి, రాజేష్‌ఖన్నా, కమ్మగోని స్వామిరాయుడు, గుజ్జ గోపాల్‌రావు, తుమ్మల యాకయ్య, సిలువేరు కుమారస్వామి, సోమయ్య పాల్గొన్నారు.



సంగెంలో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



వర్ధన్నపేట: నివాళులర్పిస్తున్న నాయకులు



రాయపర్తి: పెర్కవేడులో..

ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి

చాకలి ఐలమ్మ దొరల ఆగడాలు, దోపిడీకి వ్యతిరేకంగా చేసిన వీరోచిత పోరాటాన్ని ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఐలమ్మ విగ్రహాలు, చిత్రపటం వద్ద పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, రజక సంఘం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

\-సాక్షి నెట్‌వర్క్



గీసుకొండ: ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కొండేటి శ్రీధర్, బీజేపీ నాయకులు



పర్వతగిరి: చింతనెక్కొండలో..



దుగ్గొండి: పూలే గురుకుల విద్యాలయంలో..

డీజే సౌండ్స్ నిషేధం

చెన్నారావుపేట/రాయపర్తి : గణపతి నిమజ్జనోత్సవానికి డీజే సౌండ్ సిస్టంను వినియోగించడం నిషేధించామని సీఐ హథీరాం తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాలు చేసుకోవాలన్నారు. డీజే సౌండ్స్ వినియోగించిన వారిపై కేసు నమోదు చేస్తామన్నారు. అలాగే రాయపర్తి మండలంలోని సన్నూర్, ఊకల్ తదితర గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో నిర్వహించే వినాయక నిమజ్జన ప్రదేశాలను ఎస్సై సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. మద్యం తాగి ఉత్సవాల్లో పాల్గొన్న మహిళల పట్ల అమర్యాదగా ప్రవర్తించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిమజ్జన సమయంలో సామాన్య ప్రజలకు అంతరాయం కలిగించవద్దన్నారు. రాత్రి కాకుండా వెలుతురు ఉన్నప్పుడే చెరువుల వద్దకు వెళ్లి నిమజ్జనం చేయాలన్నారు.